నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,15 ఫిబ్రవరి 2025

నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఉండి పేరాబత్తులను గెలిపించాలి

– మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తలు సమిష్టిగా ఉండి ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు అధ్యక్షతన జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలో ఉన్న ప్రతి ఒక్క ఓటరు వద్దకు వెళ్లి వారి ఓటును మొదటి ప్రాధాన్యతగా వేసేలా చూడాలని, పార్టీకి కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్, మండల టిడిపి మాజీ అధ్యక్షులు ముళ్ళపూడి భాస్కరరావు, నాయకులు తోటకూర సుబ్బరాజు, మద్దూరు సుబ్బారావు, చిటికెన సత్యనారాయణ, సర్పంచులు జుజవరపు శ్యామల హరిబాబు, నరాలశెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, జనమంగాయమ్మ ఆంజనేయులు, నర్ల శ్రీరామచంద్రమూర్తి, ముత్తాబత్తుల రాజు, దండు రాంబాబు, దొడ్డపనేని త్రినాథ్, కరటూరి వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

"స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలి

– అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

కాకినాడ,మేజర్‌న్యూస్ : "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ శన్మోహన్ సగిలి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతోజిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి టెలికాన్ఫరెన్సు నిర్వహించిఈకార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహించేందుకు తగిన సూచనలు, ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం తాగునీటి వనరులు శుభ్రపరచడం, చెత్తా తొలగించడం, వాటర్ స్టోరేజ్ ట్యాంకర్ వద్ద ఉన్న గార్బేజిను క్లీన్ చేయడం, కెనాల్‌లో ఉన్న చెత్తను తొలగించే కార్యక్రమం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు తగిన శ్రద్ధ చూపాలన్నారు. దీనితోపాటు తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరణ చేసే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు శనివారం, సోమవారం కూడా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణ అంశంలో ప్రజల భాగస్వామ్యంను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, పిల్లలు, భవిష్యత్ తరాలవారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కీలక భూమిక పోషించాల్సి ఉందని, అందుకు తగ్గట్టుగా ఆయా శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు నిర్వహించాల్సిన విధి విధానాలను జిల్లా కలెక్టర్ వివరించారు.

శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వన దుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి, 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా, ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య

కాకినాడ, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా అనేకమైన నూతన సంస్కరణలకు నాంది పలికిన గొప్ప మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య 104వ జయంతోత్సవం ఘనంగా నిర్వహించారు. సంజీవయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జె.వెంకటరావు, ఇతర అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్వో జె.వెంకటరావు ఆయన జీవిత విశేషాలను తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రభుత్వ సంస్థల నిర్మాణంలో, పలు సంక్షేమ పథకాల అమలులో దామోదరం సంజీవయ్య చేసిన కృషి చిరస్మరణీయమైనదన్నారు. సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో ఒక దళిత కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారని ఆయన తెలిపారు. నిరంతరం ప్రజల క్షేమానికి పాటుపడిన సంజీవయ్య నిజాయితీగా, విలువలతో కూడిన పరిపాలన అందించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయనలోని సేవా దృక్పథం, ఉన్నత వ్యక్తిత్వం, మేధా సంపత్తి, రాజనీతిజ్ఞత అనతి కాలంలోనే ఆయనను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాయన్నారు. కేంద్ర మంత్రిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా, తొలి దళిత ముఖ్యమంత్రిగా అనేకమైన నూతన సంస్కరణలకు నాంది పలికారని, నిరుపేద, దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్యలోని నిరాడంబరత, నిజాయితీని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ జె.సత్యవతి, బీసీ సంక్షేమ అధికారి బి.లల్లీ, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు వై.వాణి, కె.రాధ, పీఎన్వీ. సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, కలెక్టరేట్ వివిధ విభాగాధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనా ప్రాజెక్ట్‌లపై ఇన్వెస్టిగేటర్లతో సమీక్ష

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం విసి కాన్ఫరెన్స్ హాలు నందు రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా) క్రింద చేపడుతున్న పరిశోధనా ప్రాజెక్ట్‌లపై జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్లతో సమీక్ష నిర్వహించారు. రూసా కో–ఆర్డినేటర్ & యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.స్వరూపారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షా కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ రూసా పరిశోధనా ప్రాజెక్ట్‌ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్‌జి.మురళీకృష్ణ జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయంలో పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా 9 పరిశోధనా ప్రాజెక్ట్‌లకు రూ.93 లక్షలు రూసా నిధులు మంజూరయ్యాయన్నారు. రెండు సంవత్సరాల పాటు చేపట్టనున్న ఈ పరిశోధనా ప్రాజెక్ట్‌లకు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్లు ప్రాజెక్ట్ ఫెలోను త్వరితగతిన నియమించుకోవడంతో పాటు పరిశోధనలకు అవసరమైన పరికరాలను సమకూర్చుకోవాలని సూచించారు. దీంతో పాటు 9 పరిశోధనా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన జర్నల్స్‌ను ప్రచురితమయ్యేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. రీసెర్చ్ & ఇన్నోవేషన్ ప్రాజెక్ట్‌లకు సంబంధించి జెఎన్‌టియుకె యూనివర్శిటీకి మంజూరైన ప్రాజెక్ట్‌లకు ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు, ప్రొ. వి.శ్రీనివాసులు, ప్రొ. బి.టి.కృష్ణ, ప్రొ. కె.పద్మప్రియ, ప్రొ. సిహెచ్.శ్రీనివాసరావు, ప్రొ. జి.స్వామినాయుడు, డా. వి.ఎస్.వకుళ, డా. సిహెచ్.నీలిమా దేవి, డా. వి.జయప్రసాద్ లు 9 పరిశోధనా ప్రాజెక్ట్‌లకు ప్రధాన పరిశోధకులుగా వ్యవహరిస్తున్నారని జెఎన్‌టియుకె రూసా కో–ఆర్డినేటర్ & యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.స్వరూపారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, డైరెక్టర్‌లు ప్రొ. వి.శ్రీనివాసులు, ప్రొ. బి.టి.కృష్ణ, ప్రొ. కె.పద్మప్రియ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్‌రావు, మాజీ ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు, యుసిఇకె మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. వి.జయప్రసాద్‌లు పాల్గొనగా ప్రొ. సిహెచ్.శ్రీనివాసరావు, ప్రొ. జి.స్వామినాయుడు, డా. వి.ఎస్.వకుళ, డా. సిహెచ్.నీలిమా దేవి లు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై 'టిఎన్ఎస్ఎఫ్' ప్రచారం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికలపై ఏజెన్సీ ప్రాంతంలో ప్రచారం చేస్తున్నామని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పల్లాల రాజ్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనువాసరావు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాలు మేరకు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రంపచోడవరం మండలం బంధపల్లి స్కూల్‌లో గ్రాడ్యుయేట్లు ఓటరు ఉపాధ్యాయులు, అలాగే ఓటు హక్కు కలిగిన ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్డీయే కూటమి పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్సనర్లు, ప్రైవేట్ రంగాల్లోని యువత, మహిళలు, నిరుద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యాపార వ్యవస్థల సంక్షేమమే కూటమి ప్రభుత్వ పాలన అని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మడకం రామన్న దొర, కోండ్ల విజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

విద్యతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

– ఏకలవ్య పాఠశాలను పరిశీలించిన ఐటీడీఏ పీవో

రంపచోడవరం,మేజర్‌న్యూస్ :ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం శుక్రవారం పరిశీలించడం జరిగింది. ముందుగా పాఠశాలలో పరిశుభ్రత ఏ విధంగా ఉన్నది, పాఠశాలలో విద్యార్థులకు మెనూ ఏ విధంగా అమలు చేయుచున్నది, విద్యార్థులకు ప్రతిరోజు పాఠాలు ఏవిధంగా ఉపాధ్యాయులు చెపుతున్నది ఒక్కొక్క క్లాస్ రూమును ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులతో కూర్చొని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ప్రతీరోజు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు పాఠాలు చెప్పాలని, అదేవిధంగా ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెనూ అమలు చేయాలని, అదేవిధంగా విద్యార్థులకు ప్రతిరోజు వేడి ఆహార పదార్థాలు తయారుచేసి అందజేయాలని సూచించారు. అదేవిధంగా ఆహార పదార్థాలు తయారు చేసేటప్పుడు ఉపాధ్యాయులు పరిశీలించాలన్నారు. విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్యం చేయించాలన్నారు. ప్రతీ నెలా కూరగాయలు, నిత్యావసర సరుకులు వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులు ఉన్నది అదేవిధంగా బోధనేతర సిబ్బంది ఎంతమంది ఉన్నారో పిఓ ఆరా తీశారు.

శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ శ్రీరమణి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

పచ్చదనాన్ని కాపాడాలని సైకిల్ యాత్ర చేస్తున్న ముత్తు సెల్వన్

– అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : పర్యావరణాన్ని రక్షించేందుకు పచ్చదనాన్ని కాపాడటం కోసం ర్యాలీ ఫర్ ఆక్సిజన్ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్న తమిళనాడుకు చెందిన ముత్తు సెల్వన్ ను ఆత్రేయపురంలో జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.

ప్రతీ గ్రామంలో మొక్కలు నాటాలని అవగాహన కల్పిస్తూ ఈ యాత్రలో భాగంగా ఆత్రేయపురం చేరుకున్న సెల్వన్ ను దుశ్శాలువాతో సత్కరించిన సెల్వన్ కు ఆర్థిక సహాయాన్ని అందించారు. పచ్చదనం పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలు ప్రకారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : 'పోలవరం' ప్రాజెక్టు ముంపు బాధితులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయడం జరుగుతుందని పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి. అభిషేక్ తెలిపారు. రంపచోడవరంలో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితుల్లో అర్హులైన వారికి ఆర్ అండ్ ప్యాకేజ్ ప్యాకేజీ అమలు చేయుటకు పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్ప శ్రీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అభిషేక్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అర్హులైన వారికి ఆర్ అండ్ ఆర్ పూర్తిస్థాయిలో పరిశీలించి ప్యాకేజీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు చాలా గ్రామాల ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయడం జరిగిందని, అదేవిధంగా రంపచోడవరం డివిజన్ లో రెండు, చింతూరు డివిజన్‌లో నాలుగు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపుంకు గురైన గిరిజనులకు గంగవరం మండలంలోని నేల దోనెలపాడు గ్రామంలో ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజనేతరులు గోకవరంలో చాలామందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా ఇంకా కొన్ని గృహాలు ఏర్పాటు చేయవలసి ఉందని, అవి త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. చింతూరు డివిజన్ పరిధిలో జూలై, ఆగస్టు నెలలలో వచ్చే వరదలకు ముందుగా కొన్ని ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో జరుగుతున్న పనులను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముందుగా ముసినికుంట ఆర్ అండ్ ఆర్ కాలనీ సందర్శించి వారి సమస్యలపై వినతి పత్రాలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అర్హులైన ముంపు బాధితుల వివరాలు పూర్తిస్థాయిలో పరిశీలించి వారి అర్హతను బట్టి నివేదికల ప్రకారం ప్యాకేజీ రాని వారికి ప్యాకేజీ అమలు కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, తహశీల్దార్ కరక సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దార్ త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ దాసు పాల్గొన్నారు.

మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం,మేజర్‌న్యూస్: పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

స్వమిత్వ సర్వే పరిశీలించిన డిపిఓ

పెద్దాపురం, మేజర్ న్యూస్: పెద్దాపురం డివిజన్ పరిధిలోని శరవేగంగా కొనసాగుతున్న స్వమిత్వ సర్వేను శుక్రవారం పెద్దాపురం డివిజన్ పరిధిలోని కిర్లంపూడి మండలం, రామకృష్ణపురం గ్రామంలో కాకినాడ జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేను పారదర్శకంగా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఎస్.డబ్లూ.పి. షెడ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఎల్‌పిఓ ఎం.బాలామణి, డిపిఓ కార్యాలయ ఏఓ సుబ్బారావు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం కమ్యూనిటి డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్‌లో భాగంగా నవోదయ విద్యాలయ పక్కనే ఉన్న స్థానిక కాలనీలో ఉన్న ప్రజలకు పరిసరాల శుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అలాగే హ్యాండ్ వాష్ ప్రాముఖ్యత గురించి నృత్య ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఆక్సిజన్ విరివిగా దొరకాలంటే చెట్లను ఏ విధంగా కాపాడుకోవాలో నాటకం ద్వారా తెలియజేయడం జరిగింది. సంగీత ఉపాధ్యాయులు వి.వి.రమణ స్వచ్ఛ భారత్ మీద ఒక పాట రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పరిశుభ్రత కిట్లను, బ్లీచింగ్ పౌడర్‌ను, ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఎన్‌సిసి ఆఫీసర్ ఎస్.సత్యనారాయణ, ఉపదాధ్యాయులు బి.శార్వాణి, అనూరాధ, కె.వి.వి.బి.ఎస్.నారాయణ, నవోదయ విద్యార్థులు పాల్గొన్నారు.

స్టెమి గుండెకు భరోసా - ఈ వైద్య విధానంపై ప్రజల్లో చర్చ జరగాలి

- గుండెపోటు లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు
- మొదటి గంట సమయం అత్యంత కీలకం
- గుండెపోటుతో బాధపడే రోగులకు ఉచితంగా ? 45,000 విలువైన తేనెక్ట్ ప్లేజ్ ఇంజక్షన్ అందిస్తున్నాం
- ఈ వైద్య సేవలు పూర్తిగా ఉచితం
- కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : కోవిడ్ మహమ్మారి పరిస్థితి తరువాత గుండెపోటు మరణాలు ఎక్కువ గా సంభవిస్తున్నాయని, వీటి ప్రభావం నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి ప్రభుత్వం ద్వారా అందచేస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి తెలియ చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి క్షేత్ర స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజల్లో గుండె జబ్బులు, వాటికి సంబంధించిన లక్షణాలు పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. స్టెమి వైద్య సేవలు పై మరింత చర్చ జరగాలని తద్వారా గుండెకు భరోసా కలిగించడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అందుబాటులో ఉన్న ఉద్యోగుల ను భాగస్వామ్యం చేయాలని, ప్రజల్లోకి విస్తృతంగా ప్రభుత్వ వైద్య సేవల కార్యక్రమాలను తీసుకుని వెళ్లాల్సి ఉందన్నారు. ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, మొదటి గంటలోనే రూ. 45,000 విలువైన టెనెక్టిప్లెస్ ఇంజక్షన్ ను ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడుతారని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని సర్వ జన ఆసుపత్రుల్లో లేదా ఎన్.టి.ఆర్ వైద్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆంజియోప్లాస్టీ మరియు బైపాస్ సర్జరీ చికిత్సలు అందుబాటులో ఉంటాయని, వైద్యులు సూచించిన ఎటువంటి లక్షణాలు నిర్లక్ష్యం చేయరాదని, విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయి అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మొదటి గంటలోపు తీసుకోవాల్సిన చికిత్స తప్పనిసరి అన్నారు. 108 కి ఫోన్ చేస్తే వెంటనే దగ్గరలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం/ఏరియా ఆసుపత్రి/జిల్లా ఆసుపత్రికి తీసుకొని వెళ్తారని, అక్కడి వైద్యులు ద్వారా చికిత్స అందిస్తున్నారని తెలిపారు.

వైద్యాధికారులు ఇందుకు సంబంధించి ప్రొటోకాల్స్ వివరాలు తెలియ చేస్తూ, మొదటి గంట అత్యంత కీలకం – వెంటనే చర్య తీసుకుని, ప్రాణాలను కాపాడుకోండి.గుండెపోటు లక్షణాలు: ఛాతీ నొప్పి, ఎడమ భుజం నొప్పి, ఆకస్మిక ఆయాసం, చెమటలు రావడం, శరీరం చల్లబడడం, సృహ కోల్పోవడం, శ్వాస లో కష్టాలు, ఇతర లక్షణాలు కనిపించినప్పుడు వాటిని సరైన సమయానికి గుర్తించి, సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని ఈ సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే వెంకటేశ్వర రావు, డీసీ హెచ్ ఎస్ ఎన్ పి పద్మశ్రీ, ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ ద్వారా రసాయనాలు క్రిమిసంహారకాలు లేని జీవామృతం పిచికారి

పెరవలి, మేజర్ న్యూస్ పెరవలి ఎంటి క్లస్టర్ ఉండ్రాజవరం మండలం తాటిపర్రు, గ్రామంలో డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ తాతరావు, జూనియర్ ప్రాజెక్ట్ ఎడ్యుకేట్ మేనేజర్ రామకృష్ణ, డిస్ట్రిక్ట్ మోడల్ మేకర్ పురుషోతం ఆదేశాలు మేరకు ఫిబ్రవరి 14వ తేదీ శుక్రవారం యూనిట్ 1 ఇంచార్జి గారపాటి సత్యనారాయణ, యూనిట్ 2 ఇంచార్జి అక్కిన కాశీ విశ్వనాధం ల పర్యవేక్షణలో 38 ఎకరాలలో రసాయనాలు క్రిమిసంహారకాలు లేని ప్రకృతి వ్యవసాయ పద్ధతులులో వేపగింజల కాషాయం, పాలఇంగువ,మీనామృతం, కోడిగుడ్డు నిమ్మరసం, అజ్ఞాస్త్రం కలిపి డ్రోన్ ద్వారా స్ప్రెయింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఐసిఆర్ పి లు అక్కిన కాశీ విశ్వనాథం,మాదే ఇందిర, కడలి మౌనిక,పెదపాటి ఉమా మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంజీవయ్య జయంతి వేడుకలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య సంజీవయ్య చిత్రపటానికి పూలమలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంజీవయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి అందించిన సేవలను వివరించారు.ఈ సందర్భంగా కమీషనర్ శ్రీ విద్య మాట్లాడుతూ సంజీవయ్య నిరాడంబరత,నిజాయితీ అందరికీ ఆదర్శం కావాలన్నారు.వ్యక్తి ప్రగతిను పేదరికం అడ్డుకోలేదనే వాస్తవం సంజీవయ్య జీవిత చరిత్ర ద్వారా తెలుస్తోంది అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్, కార్యాలయ సిబ్బంది పాల్గొని సంజీవయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు.

అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయుడు మృతి

- విద్యాశాఖ నుండి ఎమ్మెల్యే చేతుల మీదుగా 25,000 అందజేత

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని గింజర్తి ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూసం సత్యనారాయణ దొర(46) అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం మృతి చెందారు. లాగరాయి గ్రామానికి చెందిన సత్యనారాయణ దొర గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దే తుది శ్వాస విడిచినట్లు గ్రామస్తులు తెలపారు. సమాచారం తెలుసుకున్న విద్యాశాఖ అధికారులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణమట్టి ఖర్చులు నిమిత్తం రూ 25,000 స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి చేతుల మీదుగా మృతుడు సత్యనారాయణ దొర భార్యకు అంద చేయడం జరిగింది. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఎం ఈ ఓలు సత్యనారాయణ దొర, సూరయ్య రెడ్డి ఉన్నారు.

గిరిజన గిరిజనేతలు పిసా చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

- ఏపియస్ఐఆర్ డి, పరిశీలనాధికారి శ్రీ రమేష్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : షెడ్యూల్ ఏరియాలో గిరిజన గిరిజనేతరులు పిసా చట్టం పై అవగాహన కలిగి ఉండాలని ఏపీఎస్ఐ ఆర్ డి పరిశీలనాధికారి శ్రీ రమేష్ అన్నారు. పంచాయతీ రాజ్ కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఏపియస్ఐఆర్ డి డైరెక్టర్ మొహమ్మద్ దివాన్ మైదీన్ ఏజెన్సీ మండలాల్లో పిసా చట్టం కొరకు శిక్షణ తరగతులు పై అదేశాలు ఇవ్వడం జరిగింది. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి,జెడ్‌పిటిసి, కో– ఆప్టెడ్ సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, పీసా గ్రామ సభ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, వార్డ్ సభ్యులు, మండల లైన్ డెపార్ట్మెంట్స్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందికి, స్వయం సహాయక బృంద సభ్యులకు ఈ నెల 13 నుండి 22 వరకు 9 రోజులు పాటు పీసా చట్టం పై శిక్షణ తరగతుల ఏర్పాటు చేసినట్లు శ్రీ రమేష్ తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు అందరూ హాజరయ్యి పీసా చట్టం అమలుకు సహకరించాలని శుక్రవారం వార్డు సభ్యుల శిక్షణ తరగతులో ఏపియస్ఐఆర్ డి, పరిశీలనాధికారి శ్రీ రమేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసా చట్టం అంటే పంచాయతీ రాజ్ చట్టానికి ఎక్స్టెంషన్ అని, షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులు సొంత ఆలోచనలతో స్వయం పరిపాలన చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ చట్టం ద్వారా గిరిజనులకు ఎంతో మేలు కలుగుతుందని, విద్య, వైద్యం, ఉపాధి, త్రాగునీరు, అభివృద్ధి తదితర అంశాలలో పీసా గ్రామసభలు ద్వారా స్వయం నిర్ణయాలు తీసుకొని అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి అమలు చేయవచ్చన్నారు. ఈటిసి సామర్లకోట శిక్షణ కేంద్రం నుంచి వచ్చిన అబ్జర్వర్ పద్మజ శిక్షణ తరగతుల ఉద్దేశించి అందరూ శిక్షణ కార్యక్రమం ఉపయోగించుకొని పీసా చట్టం పై అవగాహన కల్పించుకోవాలన్నారు . ఎంపీడీవో యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ పీసా చట్టం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ షెడ్యూల్ ప్రాంతాలలో పీసా చట్టం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఓ టి లు ఏ .కోటేశ్వరరావు ఇంచార్జ్ (ఈఓఆర్డి),పంచాయతీ కార్యదర్శులు కోనేటి రాంబాబు ,రొంగల కిశోర్ ,సుమర్ల రాంబాబు,గోవిందరాజు ,కె బాలురెడ్డి ,వార్డు సభ్యులు ఉన్నారు.

ఘనంగా సామూహిక నారాయణీయం పారాయణం

కాజులూరు, మేజర్ న్యూస్ : అస్మిన్ పరాత్మన్ పరివార్ వారి చేత తిరుమల టిటిడి దేవస్థానముల ఆస్థాన మండపం నందు మాఘ పౌర్ణమి సందర్భంగా నారాయణీయం పారాయణం జరిగింది. 1200 మందికి పైగా సాధకులు పాల్గొని కన్నుల పండుగగా పారాయణంను రికార్డు టైంలో పూర్తి చేసినందుకు గాను నోవా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు ఆ గ్రూపు ఫౌండర్ మద్ది గాయత్రికి ప్రత్యేక ప్రశంసా పత్రం, ట్రోఫీతో సత్కరించారు. పారాయణంలో పాల్గొన్న సభ్యులందరికీ సర్టిఫికెట్స్, మెడల్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విశేష అతిథిగా ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ అనంతలక్ష్మి మరియు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొని నారాయణీయం గొప్పదనాన్ని , పారాయణం వల్ల జరిగే ఫలితాలను తెలియజేశారు. భాగవతంలో భాగమైన కోలాటం, కృష్ణ జననం ,రాస క్రీడలు, రుక్మిణి కళ్యాణం ,అవతారాల వర్ణనతో ,చిన్నారులు కూచిపూడి నాట్యాలతో కార్యక్రమం ఆద్యంతం అందరినీ ఆనందింప చేసింది.ఈ కార్యక్రమంలో కాజులూరు మండలం కోలంక గ్రామానికి చెందిన వెలువలి రాజ్యలక్ష్మి పాల్గొని మెడల్, సర్టిఫికెట్ పొందారు.ఈ సందర్భంగా రాజ్యలక్ష్మికి బంధువులు,మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం మండల పరిధిలోని రమణయ్యపేట, యర్రవరం గ్రామలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కెవి సూర్యనారాయణ పారిశుద్ధ్య కార్యక్రమాలను శుక్రవారం పరిశీలించారు. దీనిలో భాగంగా జీరో వేస్ట్ కార్యక్రమాల నిర్వహణ, పశుపోషణా షెడ్లు నిర్వహణ, షెడ్ పునరుద్ధరణ వర్మీ పిట్స్‌లో వర్మీవదులుట వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు చెత్త తొలగింపు తదితర ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో లింగంపర్తి, జె.అన్నవరం, మర్రివీడు, రమణ య్యపేట, ఎర్రవరం, సిరిపురం, పేరవరం, భద్రవరం,గ్రామ పంచాయతీల క్లాప్ మిత్రాలచే నిర్వహించ బడింది.ఈ కార్యక్రమంలో. తూర్పు లక్ష్మీపురం, సి.రాయవరం, సిరిపురం, పేరవరం, భద్రవరరం, యర్రవరం పంచాయతీ కార్యదర్శులు, రమణయ్యపేట,ఎర్రవరం సచివాలయ ఫంక్షనరీస్, ఫీల్డ్ అసిస్టెంట్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో
బ్లాక్ డే పుల్వామా అమరవీరులకు ఆదిత్య డిగ్రీ విద్యార్థుల అశ్రునివాళి

ఫిబ్రవరి 14 ,2025, శుక్రవారం,లక్ష్మీ నారాయణ నగర్, కాకినాడ.

స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు అర్పించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.

పుల్వామాలో భారత సిఆర్పిఎఫ్ జవాన్లపై 2019 ఫిబ్రవరి 14వ తేదీన ఉగ్రవాదుల దాడి జరిగింది. ఉగ్రవాదముష్కరుల దాడిలో వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని ఆదిత్య కళాశాలలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి జరిగిన ఇలాంటి దాడులు మంచివి కాదని, ఈరోజు దుర్దినమని అన్నారు. ఫిబ్రవరి 14న బ్లాక్ డే గా ప్రకటించారని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని అన్నారు. జవాన్ల పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. అనంతరం క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. జై జవాన్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం బ్లాక్ డే చిత్రాన్ని గీసిన విద్యార్థులకు ప్రోగ్రాం ఆఫీసర్ టి.తేజేశ్వరరావు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించి వీర జవాన్లకు అశ్రు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ, అధ్యాపకులు పృధ్వి కృష్ణ, ఎల్ ఎస్ వెంకటేష్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీల ధర్నా విజయవంతం చేయాలి

సామర్లకోట, మేజర్ న్యూస్ : అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారానికి గానూ ఈ నెల 17వ తేదీ సోమవారం పెద్దాపురం ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్టు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్ప్స్ యూనియన్ రాష్ట్ర అధ్యకురాలు జి బేబీరాణి అన్నారు. దీనిపై శుక్రవారం పెద్దాపురం ప్రాజెక్టు 11 సెక్టార్ సమావేశం సామర్లకోట సీఐటీయూ కార్యాలయం లో శుక్రవారం నిర్వహించారు. 17న జరిగే ప్రాజెక్టు పద్ధతిలోని అంగన్వాడీలంతా పాల్గొని పిలుపునిచ్చారు. అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డి క్రాంతికుమార్, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేద పండితుల మంత్రోచ్ఛారణతో ప్రతిధ్వనించిన ఇర్రిపాక శివ కేశవుల ఆలయం

- రెండవ రోజు విశేష పూజల్లో జ్యోతుల నెహ్రూ కుటుంబం

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి శివ కేశవుల ఆలయాల వద్ద కోటిలింగేశ్వరుడు, ప్రసన్న వెంకటేశ్వర స్వామి శివ కేశవుల ప్రతిష్ట రెండవ రోజు పూజలు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వైఖానస ఆగమ పండితులు శ్రీమాన్ పాణి%శీ%గిపల్లి సత్యపవన్ కుమారాచార్యులు, కామేశ్వర శర్మ వారు నిర్వహించిన కోటి లింగేశ్వర స్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశవం, వాస్తు పర్యగ్ని కరణ హోమం, మధ్యాహ్నం గణపతి, చండీ, సర్వ దేవతల హోమాలు, సాయంత్రం కోటిలింగేశ్వర స్వామి వారికి పంచగవ్య సహిత జలాధివాసం జరిగాయి. వేంకటేశ్వర స్వామి వారికి విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం , చతుర్ధశ నవ కలశ ఆరాధన గోపూజ, పంచగవ్యాధివాసం, అధివాస ప్రధాన హోమములు , కుంభారాధనలుజరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన ఇర్రిపాకలో ఏలేరు నది తీరాన శివ కేశవుల ఆలయం వద్ద కోటిలింగేశ్వరుడు, వెంకటేశ్వర స్వామి కలయికతో శివ కేశవుల ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులందరికీ సకల ఏర్పాట్లు చేశామని వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం తీర్థప్రసాదాలు అందిస్తామని భక్తులందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోట సర్వారాయుడు సునీత దంపతులు, జీను మణిబాబు, భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, బస్వా చినబాబు సత్యం రాజా, మండపాక అప్పన్న దొర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దాడిశెట్టి రాజాకు పిఠాపురంలో ఘన స్వాగతం

- ఘన స్వాగతం పలికిన వైసీపీ ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్



పిఠాపురం, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి కాకినాడ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన దాడిశెట్టి రాజాకు పిఠాపురంలో ఘన స్వాగతం లభించింది. జిల్లా అధ్యక్షుడి హోదాలో మొదటిసారిగా పిఠాపురం వైఎస్ఆర్సిపి కార్యాలయానికి విచ్చేసిన దాడిశెట్టి రాజాకు పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీత ఆధ్వర్యంలో... నాయకులు, కార్యకర్తలు జిల్లా నూతన అధ్యక్షుడిగా ఘన స్వాగతం పలికి గజమాలతో దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దాడిశెట్టి రాజా మీడియాతో మాట్లాడుతూ... తనపై నమ్మకం నుంచి కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని నాయకులు, కార్యకర్తల అందరి సహాయ సహకారాలతో మరియు సలహాలు సూచనలు తీసుకుని కాకినాడ జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని, నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసు వ్యవస్థను ఉపయోగించుకుని కూటం ప్రభుత్వం దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతుందని విమర్శించారు. న్యాయవస్థలపై తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దవులూరు దొరబాబు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్.ఎమ్.ఎమ్.ఎస్.ఎగ్జామ్స్‌లో కొమరగిరిపట్నం విద్యార్థులు విజయభేరి

అల్లవరం,మేజర్న్యూస్ : కొమరగిరిపట్నం న్యాపతి సుబ్బారావు పంతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇటీవల సెంట్రల్ గవర్నమెంట్ నిర్వహించినటువంటి ఎన్.ఎమ్. ఎమ్.ఎస్. ఎగ్జామ్స్‌లో విజయభేరి మోగించారు. ఎగ్జామ్‌కి 9మంది సెలెక్ట్ అయి అందరిని ఆశ్చర్యపరిచారు. కోనసీమ జిల్లాలో ఒక పాఠశాలలో అత్యధిక విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్. పరీక్షకు సెలెక్ట్ అయిన పాఠశాలలో తమ పాఠశాలను ద్వితీయ స్థానంలో నిలిపారు. ఈ ఎగ్జాంలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఉపకార వేతనం కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. సదరు పరీక్షలో సెలెక్ట్ అయిన విద్యార్థులు నార్ని మౌనిక ప్రియ లక్ష్మి, చల్లపల్లి తేజు, ఎర్రంశెట్టి వాణి మహాలక్ష్మి, విజ్ఞన లలిత నాగ భాగ్యశ్రీ, పితాని సిరివల్లి, ఓలేటి మాధవి కారుణ్య, నాగ ప్రైజి, యాళ్ల చైత్ర, బండారు ప్రదీప్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సిబ్బంది అభినందించారు. ఈ యొక్క పరీక్షకు విద్యార్థులని సన్నద్ధం చేసినటువంటి పాఠశాల పిడి ఉపాధ్యాయులు ఏ.దుర్గాప్రసాద్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

పుల్వామా అమరులకు ఘనంగా నివాళులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర సైనికులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పెద్దాపురం ఎస్సై వి. మౌనిక పేర్కొన్నారు. ఈ మేరకు పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎస్.ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14 ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వీర సైనికులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మౌనిక మాట్లాడుతూ ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్ నేషనల్ హైవే పైన సైనికుల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి చేయడంతో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారని గుర్తు చేశారు. అంతకు ముందు దివిలి గ్రామంలో విద్యార్థులతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివిలి కిట్స్ కళాశాల విద్యార్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ స్కూల్‌కు రహదారి భద్రతా అవగాహన అవార్డు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోటలోని ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు, పట్టణములో ఇటీవల నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలకు అభినందిస్తూ, విద్యార్థులచే అటువంటి కార్యక్రమాలు నిర్వహి ంపచేసి, వారిని ప్రోత్సహించిన పాఠశాల కరస్పాండెంట్ ఎస్ వి వి జి ప్రకాష్ గారికి విద్యార్థుల తరపున ఉత్తమ రహదారి భద్రత అవగాహన అవార్డును జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మరియు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కె శ్రీధర్ శుక్రవారం కాకినాడలో నిర్వహించిన జిల్లా రహదారి భద్రత అవగాహన - అభినందన సభలో సంయుక్తంగా అందజేశారు.

ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, సమర్థవంతంగా నిర్వహించాలి

కాకినాడ,మేజర్న్యూస్ : ఈ నెల 27న జిల్లాలో జరిగే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, సమర్థవంతంగా నిర్వహించాలని తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఏఆర్వో, కాకినాడ జిల్లా రెవెన్యూ జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు.తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో పీవో, ఏపీవో, సెక్టార్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో జె.వెంకటరావు..కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలకు సంబంధించి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలు -2025 పోలింగ్ కేంద్రాల్లో విధులు- పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ మెటీరియల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, పీవో డైరీ, టెండర్ ఓటు, సీక్రెస్సీ ఆఫ్ ఓటు, బ్యాలెట్ పెపర్ ఎకౌంటు, పోలింగ్ ఎజేంట్లు, మైక్రో అబ్జర్వర్ల విధులు, పోలింగ్ కేంద్రాలు, ఫర్నిచర్, విద్యుత్, పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధానం వంటి అంశాలను ఏఆర్వో జె.వెంకటరావు,

ఆర్డీవో ఎస్ మల్లి బాబు పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, బ్యాలెట్ పత్రం బ్యాలెట్ బాక్సుల విధానంలో పోలింగ్ జరుగుతుందన్నారు. ఈ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పోలింగ్ సిబ్బంది కృషి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో విధులు నివర్తిస్తున్న ఇతర సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ వివరాలతో కూడిన ఫారాలను సక్రమంగా పూర్తి చేయాలన్నారు. తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లాలో 70,540 మంది ఓటర్లకు 21 మండలాల్లో 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ప్రక్రియ ఈ నెల 27న గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందన్నారు.

పీవోలు 123మంది, ఏపీవోలు 123 మంది, 21మంది సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ఏర్పాటుచేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూముకి సురక్షితంగా తరలించేంతవరకు అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు సిబ్బంది అంతా సమర్థవంతంగా పని చేయాలని ఆయన తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల గుర్తింపు కొరకు డోర్ టు డోర్ సర్వే

- జిల్లా కోర్టు ఆదేశాలతో సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

పిఠాపురం, మేజర్ న్యూస్ : జిల్లా కోర్టు ఆదేశాలతో పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఏ. వాసంతి సూచన మేరకు పిఠాపురం నియోజవర్గంలో దివ్యాంగుల గుర్తింపు కోసం డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తున్నట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు ఏవిధమైన గుర్తింపు ఇస్తున్నారు, వారికి కల్పిస్తున్న వసతులు, వారికి ఉన్న ఇబ్బందులు గుర్తిస్తూ పిఠాపురం నియోజవర్గంలోని పలు గ్రామాల్లో... ప్యానల్ లాయర్లు, పారా లిగల్ వాలంటీర్లు, అంగన్వాడి వర్కర్లు, టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు రోజువారి డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు గొల్లప్రోలు మండలం కొడవలి, తాటిపర్తి, పిఠాపురం మండలం కోలంక, గోకివాడ ఎల్ ఎన్ పురం, జగపతిరాజపురం, మాధవపురం, కొత్తపల్లి మండలం నాగులాపల్లి, ఉప్పాడ తదితర గ్రామాల్లో ఈ సర్వే పూర్తి చేశామని, మిగిలిన గ్రామాల్లో పూర్తి చేయవలసి ఉందని, ఈనెల 24వ తారీకు లోపు ఈ సర్వే పూర్తి చేయవలసి ఉందని కోర్టు సిబ్బంది తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్‌ను విజయవంతం చేయాలి

- నేడు(శనివారం) జరిగే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

- కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని, ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంపై కమిషనర్ భావన నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. వీధులు, డ్రెయిన్లు, పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరచడం, పార్కుల్లో తుప్పల తొలగింపు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్‌లో భాగంగా 'సోర్స్%-%రిసోర్స్' థీమ్‌ను నిర్వహించనున్నారు. తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తల సేకరణ, తడి చెత్తతో కంపోస్టు తయారీ, అలాగే వ్యర్థాల వేరు చేయడం ద్వారా సంపద సృష్టి కార్యక్రమాలపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. నగర ప్రజలు కూడా కాకినాడను పరిశుభ్రంగా ఉంచేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత డివిజన్ నోడల్ ఆఫీసర్లు, స్పెషల్ ఆఫీసర్లదేనని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే మనోహర్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, ఎస్ఈ కామేశ్వరరావు, ఈఈ మత్స్యరాజు, టీపీఆర్ఓ శైలజ, మేనేజర్ సత్యనారాయణ, ఆర్ఓ శిరీష్ తదితరులు పాల్గొన్నారు.స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీలు..స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం శారదమ్మ గుడి వద్ద గల నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నగరపాలక అధికారులు తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్ నుండి మహా కుంభమేళా బస్సు ప్రారంభం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ప్రయాణికుల విశేష ఆదరణతో మరిన్ని యాత్ర స్పెషల్ బస్సులను ఆర్టీసీ అందుబాటులోకి తీసుకొస్తుందని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వై వి వి ఎన్ కుమార్ అన్నారు. శుక్రవారం కొవ్వూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి మహా కుంభమేళా మరియు అజ్మీర్ యాత్ర త్రైవైకుంఠ దర్శని యాత్ర స్పెషల్ బస్సులను డిపో మేనేజర్ వై వి వి ఎన్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వూరు ఆర్టీసీ డిపో నుండి యాత్ర స్పెషల్ బస్సులను ప్రారంభించడంతోపాటు మహా కుంభమేళాకు మొదటి బస్సు పంపించడం జరిగిందని అన్నారు. మహా కుంభమేళా యాత్రకు వెళ్లిన యాత్రికులు ఎంతో ఆనందం వ్యక్తపరిచారని అదే ఉత్సాహంతో మహా కుంభమేళాకు శుక్రవారం మూడు బస్సులను పంపించడం జరుగుతుందన్నారు. వాటితోపాటు సర్వ మతాల సమ్మేళనంగా హిందూ క్షేత్రాల దర్శనాలతో పాటు క్రైస్తవ యాత్రికులకు పరిశుద్ధ పంచ దర్శిని, ముస్లిం యాత్రికులకు అజ్మీర్ యాత్ర స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని యాత్రికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆర్టీసీని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్జింగ్ పడవలను నిలిపివెయ్యాలని కోరుతూ ఆర్డిఓకు వినతిపత్రం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : గోదావరి నదిలో డ్రెజ్జింగ్ యంత్రాలతో ఇసుక తవ్వడం వలన పడవ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని దళిత సంఘాల నాయకులు చోళ రాజు ఆరోపించారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు పడవతో ఇసుక తవ్వే పడవ కార్మికులు ఉపాధి కల్పించాలని డ్రగ్జింగ్ పడవలను నిలిపివెయ్యాలని కోరుతూ ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు చోళ రాజు మాట్లాడుతూ గోదావరి నదిలో ఇసుకను పరివాహక ప్రాంతాల ప్రజలు ఉపాధిగా చేసుకొని పడవల ద్వారా ఇసుకను తవ్వి జీవనం గడిపే వారిని నేడు డ్రగ్జింగ్ యంత్రాలను తీసుకువచ్చి అక్రమంగా ఇసుకను తవ్వుతున్నారని వీటివలన కొన్ని వేలమంది పడవపై ఆధారపడిన కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు.తక్షణమే అధికారులు స్పందించి ఇసుక తవ్వకాలలో పడవ కార్మికులు మాత్రమే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పడవ కార్మికులు పాల్గొన్నారు.

20 లీటర్ల నాటు సారాయి, నాటు సారాయి తయారీపై నిఘా

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ వారు ఎటువంటి సోషల్ ఈవిల్స్ ఉండకూడదని ఆదేశాలు జారీ చేసిన మీదట అసాంఘిక కార్యక్రమాల మీద నిఘా పెంచడం జరిగింది. జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ రా బడిన సమాచారం మేరకు గండేపల్లి ఎస్సై శ్రీ శివ నాగబాబు గారు మరియు ఆయన సిబ్బంది సూరంపాలెం గ్రామంలో సారా బట్టి పై కాయు చుండగా దాడి చేయడం జరిగింది ఈరోజు గండేపల్లి సూరంపాలెం సూరంపాలెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇద్దరు వ్యక్తులు అనగా సూరిబాబు మరియు పోతురాజు అను ముగ్గురు వ్యక్తులు అక్రమంగా నాటు సారా తయారు చేస్తూ ఉండగా వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 20 లీటర్ల నాటు సారాయి, నాటు సారాయి తయారు చేయుటకు ఉపయోగించే గ్యాస్ స్టవ్, గ్యాస్ సిలిండర్, మరియు కాపర్ రింగ్ ను స్వాధీన పరుచుకుని వారి ఆధీనంలో ఉన్న 400 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసినారు. కేసు నమోదు చేసిన గండేపల్లి ఎస్సై, దర్యాప్తు ముద్దాయిలను గౌరవ కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుంది జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు.

వాహనదారులు నిబంధనలు తప్పక పాటించాలి

- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.లక్ష్మి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్: రహదారిపై వాహనాలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. లక్ష్మి పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం 2025 లో భాగంగా జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్ ఆధ్వర్యంలో వాహన చోదకులకు రాజమండ్రిలో గల ఏకెసి కాలేజీ సమీపంలో ఉన్న రోటరీ హాలు నందు ఇన్సూరెన్సె క్లైమ్ పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎల్ ఎస్ ఏ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుతం సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్ పోర్టల్ లో రిజిస్ట్రేషను చేసుకోవడం వల్ల అసంఘటిత కార్మికులకు సామాజిక , ఆర్థిక భద్రత ఏర్పడుతుందన్నారు. వాహనాలు నడిపే సమయంలో నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో, ఇన్సూరెన్స్ తీసుకోవడం కూడా అంతే ముఖ్యం అన్నారు. ఏదైనా ప్రమాదంలో అనుకోకుండా మర ణించిన, అంగవైకల్యం ఏర్పడిన వారికి 2,00,000 ఆర్థిక సహాయం మరియు పాక్షిక అంగవైకల్యం కలిగితే 1,00,000 సహాయం అందుతుందనితెలిపారు . ఈ ఆర్థిక సహాయం పొందాలంటే ఈ శ్రమ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవడం గురించి వివరించారు. ఇందులో కార్మికశాఖ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వివధరకాల ఇన్సూరెన్సు కంపెనీ అధికారులు పాల్గొన్నారు. ఇందులో ఇన్సూరెన్స కంపెనీ సర్వేయర్ మరియు ప్రముఖ ఆటో మొబైల్ వర్క్ షాపు మెనేజర్లు పాల్గొని ఇన్సూరెన్స ఎలా క్లైమ్ చేసుకోవాలో అవగాహన కల్పించారు. ప్రస్తుతం వున్న రూల్స్ మరియు సుప్రీంకోర్టు జడ్జిమెంట్లు ఎలా వున్నాయి. చట్టపరమైన అంశాలలో అవగాహన కల్పించడానికి లాయరు కేవి ఆర్ కె సుబ్బారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సంపత్ కుమార్, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ డిపార్ట్మెంట్ బి స్ ఎమ్ వల్లి , అడ్వకేట్ కె.వి .ఆర్. కె.సుబ్బారావు , రోటరీ క్లబ్ చార్ట్ ర్ ప్రెసిడెంట్ తీగల రాజా , ఓరియంటల్ ఇన్సూరెన్స్ మేనేజర్ ఆరిఫ్ , మోటార్వెహికల్ ఇన్స్పె క్టర్స్ ఎమ్. రవికుమార్ , జి.రాంనారాయన్ కె.చైతన్య సుమ, జి.రాధికా దేవి , పి.వి.వి .సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివాదంగా మారిన సంత మార్కెట్ ట్రాన్స్ఫార్మర్

సామర్లకోట, మేజర్ న్యూస్ : సంత మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ వివాదంగా మారింది. సంత మార్కెట్ ప్రాంతంలో నువ్వులకు సంబంధించిన ఆయిల్ మిల్లులు ఉండడంతో ఈ ప్రాంతంలో లో ఓల్టేజీ సమస్య ఉండడంతో స్థానికులు ఫిర్యాదు చేశారు ట్రాన్స్కో అధికారులు లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి సంబంధిత ఆయిల్ మిల్ యజమానితో 7 లక్షలు రూపాయలు డిపాజిట్ కట్టించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు అయితే ఈ ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులు ఆపాలని ప్రమాదాలు జరుగుతాయని చేపలు మార్కెట్ నిర్వాహకులు ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులను నిలిపివేశారు ఇప్పటికే ఇదే ప్రాంతంలో ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయగా అదే ప్రాంతంలో ట్రాన్స్కో అధికారులు మరొక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు పాత ట్రాన్స్ఫర్ పై అభ్యంతరం తెలపని చేపల మార్కెట్ నిర్వాహకులు కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుపై అభ్యంతరం తెలపడంతో రాజకీయంగా కక్ష సాధింపు చర్యలుగా కనబడుతుంది. ట్రాన్స్కో అధికారులు సూచన మేరకే సదరు యజమాని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కొరకు సుమారు 7 లక్షల వరకు డిపాజిట్ కట్టారు. 100 కే వీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు నువ్వుల యజమానుల పై కక్ష సాధింపు చర్యలుగా చేపలు మార్కెట్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నట్లుగా దీన్నిబట్టి తెలుస్తుంది. ట్రాన్స్ఫార్మర్ నిర్మాణ పనులను ఆపాలని ప్రయత్నాలు మాత్రం కొనసాగుతున్నాయి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల లో ఓల్టేజీ సమస్య కొత్తగా వేసిన 100 కేవి ట్రాన్స్ఫార్మర్ ఉపయోగపడుతుంది. దీనిపై ట్రాన్స్కో ఏఈ పి. రమేష్ ను వివరణ కోరగా సంత మార్కెట్లో గతంలో ఉన్న పాత ట్రాన్స్ఫార్మర్ దగ్గరే కొత్త ట్రాన్స్ఫార్మర్ వేసామని దీనిపై ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్ నిమిత్తం ప్రభుత్వానికి వారి డిపాజిట్ చెల్లించిన కారణంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల వోల్టేజీ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

జాయింట్ కలెక్టర్‌తో కలిసి హౌసింగ్ ప్రగతిపై కలెక్టర్ సమీక్ష

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : హౌసింగ్ నిర్మాణాలు పూర్తి చెయ్యడం, కన్వెన్షన్ చెయ్యడం లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాలుగోవ క్వార్టర్ కి ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించిన లక్ష్యాలలో 19 శాతం పూర్తి చెయ్యడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ తో కలిసి హౌసింగ్ ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 4 వ క్వార్టర్ లో జిల్లాలో 3823 ఇండ్ల నిర్మాణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 717 మాత్రమే పూర్తి చెయ్యగలిగారని తెలిపారు. స్టేజి కన్వర్షన్ విధానంలో ప్రజల్లో అవగాహన కల్పించడం లో సరియైన విధానం లేదన్నారు. కొవ్వూరు, సీతానగరం, చాగల్లు 5 శాతం, అనపర్తి, కొవ్వూరు అర్బన్ 6 శాతం పురోగతి మాత్రమే ఉందన్నారు. నియోజక వర్గం పరిధిలో కొవ్వూరు 7 శాతం, అనపర్తి 8 శాతం , నిడదవోలు 12 శాతం ఉందని, పనుల వేగం పెంచాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. స్టేజి కన్వర్షన్ విషయంలో కొద్ది పాటి అవగాహన కల్పించగలిగితే మెరుగైన ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. హౌసింగ్ అధికారులు సచివాలయ సిబ్బంది కి నిర్ధారించిన లక్ష్యాల మేరకు సమీక్ష చేసి , క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో లు, మునిసిపల్ కమిషనర్లు కూడా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో హౌసింగ్ నిర్మాణాల కోసం వార్డు/గ్రామ సంఘాల నుంచి రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఇన్చార్జి హౌసింగ్ పీడీ కే భాస్కర్ రెడ్డి, అదనపు కమిషనర్ పీవీ రామ లింగేశ్వర్, పీడీ డీఆర్ డిఏ ఎన్ వీవీఎస్ మూర్తి, డ్వామా పీడీ ఏ. నాగ మహేశ్వర రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ బీవీ గిరి , హౌసింగ్ ఐటీ పర్సన్ టీ.విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్ వద్ద శుక్రవారం ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. జంక్షన్ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా జాతీయ జెండాలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కాకినాడ పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14వ తేదీన జమ్మూ కాశ్మీర్ పుల్వామా జిల్లాలో శ్రీనగర్ జాతీయ రహదారిపై కాన్వాయతో వెళు తున్న సిఆర్పిఎఫ్ వాహనాన్ని 22 ఏళ్ల పాకిస్తాన్ ఉగ్రముకలు తయారుచేసిన మానవ బాంబుతో ఢీకొట్టడం జరిగిందని, ఈ ఘటనలో 40 మంది మన దేశ రక్షకులు వీర మరణం చెందడం జరిగిందని, ఈ ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడిందని, వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై వైమానిక దాడులు జరిపించి, అంతేకాకుండా పాకిస్తాన్ నుండి దిగుమతి అవుతున్న వివిధ రకాల వస్తువులపై 200% అధిక సుఖాన్ని విధించి ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపించిందన్నారు. మన సైనికులు వారి వారి కుటుంబాలతో ఆనందంగా గడిపి దేశ రక్షణ కోసం విధుల్లోకి వెళుతున్న నిద్రిస్తున్న అర్ధ రాత్రి సమయంలో ఇటువంటి దుశ్చర్యకు పాకిస్తాన్ ఉగ్రవాదం పాల్పడడాన్ని దేశం యావత్తు మన వీర జవాన్లకు ఘనమైన నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని అందించారని ఈరోజు చీకటి రోజుగా జరుపుకుంటూ ఉన్నామని రంబాల అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బొలిశెట్టి వెంకట రామకృష్ణ మాట్లాడుతూ సిఆర్పిఎఫ్ జవాన్లపై ఆదిల్ అహ్మద్ దార్ అనే 22 ఏళ్ల మానవ బాంబర్ పేలుడు పదార్థాలతో దాడి చేశాడని, ఒకేసారి అంతమంది మరణించడాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రధాని నరేంద్ర మోడీ ఎత్తుకు పై ఎత్తుతో పాకిస్తాన్ని వైమానిక దాడులతో తగిన బుద్ధి చెప్పాడని అన్నారు.కాకినాడ రూరల్ మండలం అధ్యక్షుడు నండూరి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి బొలిశెట్టి వెంకట రామకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ పితాని లీలావతి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండం సత్యనారాయణ, బల్ల సుధాకర్, కాదా మూర్తి, పాలిక శివ, అందరి అజయ్, మహిళా మోర్చా అన్నపూర్ణ విజయలక్ష్మి, పెంకె అరుణ్ ప్రకాష్, కండిలి వెంకట్, కోరాకుల రాజా, లోవరాజు, త్రిమూర్తులు, పోలరాజు తదితరులు పాల్గొన్నారు.

నాగబాబును సన్మానించిన జిల్లా ఎస్పీ బిందుమాధవ్

కాకినాడ, మేజర్ న్యూస్ : జాతీయ స్థాయిలో పరుగు పందాల్లో 6 పథకాలు సాధించిన అథ్లెట్ యాతం నాగబాబును జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించి, ఘనంగా సన్మానించారు. నాగబాబు మరిన్ని పథకాలు సాధించి ఆరోగ్యంతో జీవించాలని ఎస్పీ అభిలాషించారు.యాతం నాగబాబు వయస్సు 58 సంవత్సరాలు, వెటరన్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ఆరు పథకాల పంట పండించారు. ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపు తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం నుండి రాపర్తి మరియు జల్లూరు గ్రామంనకు చెందిన యాతం నాగబాబు ది. 06-02-2025 నుండి 08-02-2025 తేది వరకు రాజర్షి కాలేజీ స్పోర్ట్స్ స్టేడియం ఆళ్వార్ మహానగరం రాజస్థాన్ నందు జరిగిన (